ఆంధ్ర సచిత్ర వార పత్రిక
చందా వివరాలు
పోస్టుద్వారా పోస్టుద్వారా
రూ.పై. రూ.పై.
సంవత్సర చందా 26-00 31-20
అర్ధ సంవత్సరం 13-00 15-60
3 మాసములు 6-50 7-80

ఉదయం ౪౧౧

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

విజయవాడ
మంగళవారం
18—12—73
THE ANDHRA PATRIKA
Regd. H. No.506

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

సంపుటం : 60
సంచిక : 252
పుటలు : 4
వెల : 16 పైసలు

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

304126

లోక్‌సభనుంచి ప్రతిపక్షాల వాకౌట్ : చక్కెర ఎక్సైజ్ సుంకం హెచ్చింపుపై తీవ్రఆరోపణలు

గూడూరు, నెల్లూర్లలో ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

నెల్లూరు, డిసెంబరు 17 : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగంవెంగళరావు తిరుపతి వెడుతూ, హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో నేడు గూడూరు చేరారు. గూడూరు స్టేషన్‌లో ముఖ్యమంత్రికి అధికారులు, అనధికారులు పలువురు ఘనమైన స్వాగతం ఇచ్చారు. నెల్లూరు జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ వేనకూరు గోపాలకృష్ణారెడ్డి, శాసనసభ్యులు శ్రీ జి. రామచంద్రారెడ్డి, శ్రీ దేనారామగోపాలరెడ్డి, వెంకటగిరిరాజా, శాసన సభ్యులు శ్రీయుతులు శ్రీరేబాలదశరథరామిరెడ్డి, ఇ. రామచంద్రారెడ్డి, కొండపనాయుడు, ఎస్. వెంకటరత్నం, పల్లాపల్లారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఒ. వెంకటసుబ్బయ్య, నానాదాస్, నమితి అధ్యక్షులు శ్రీ.పి. ఆర్. గోపాలరెడ్డి (గూడూరు), శ్రీరామిరెడ్డి దరశరధరెడ్డి (వెంకటాచలం), శ్రీ కాటంరెడ్డి వెంకట్రావి, రెడ్డి (కోవూర్) వేనకూరు బాలకృష్ణారెడ్డి (బుచ్చిరెడ్డిపాలెం), యానాదిరెడ్డి (కావలి), ఎస్. సి. పి.రెడ్డి (కోట), జిల్లా వాణిజ్య, పారిశ్రామిక మండలి అధ్యక్షుడు శ్రీ సి. సుబ్బారాయుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి, వాకాటి విద్యాసంస్థల వ్యవస్థాపకుడు శ్రీ ఎం. బాలకృష్ణారెడ్డి ప్రభృతులు ముఖ్యమంత్రికి పూలమాలలు వేశారు. ముఖ్యమంత్రితోపాటు దేవాదాయశాఖామంత్రి శ్రీ సానిసూర్యనారాయణరాజు కూడా వచ్చారు. జిల్లా కలెక్టరు శ్రీ కె. వోబయ్య, పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ బి. శ్రీ కాంతారెడ్డి, సబ్‌కలెక్టరు మొదలయిన అధికారులు కూడా వచ్చారు.

నెల్లూరు రైల్వే స్టేషన్‌లో కూడా ముఖ్యమంత్రికి, శ్రీ సూర్యనారాయణరాజుకు ఘనస్వాగతం ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి, మంత్రి తిరుపతి బయలుదేరి వెళ్లారు.

(స్వ. వి)

న్యూఢిల్లీ, డిసెంబర్ 17: పార్లమెంటుతో సంప్రదించకుండా, స్వేచ్ఛా మార్కెట్‌లోని చక్కెర ధరపై ఎక్సయిజు సుంకాన్ని పెంచినందుకు నిరసనగా లోక్‌సభలోని ప్రతిపక్ష సభ్యులందరూ నేడు వాకౌట్ చేశారు.

అంతకుముందు ఈ విషయంపై నలభై నిముషాల సేపు సభలో గందరగోళం జరిగింది. ప్రతిపక్షసభ్యులు అనేక రాజ్యాంగ విషయాలను ప్రస్తావించారు. ఈ విషయంలో ప్రభుత్వం హక్కులను ఉల్లంఘించిందని ప్రతిపక్ష సభ్యులు వాదించగా ప్రభుత్వం తనకుగల పరిపాలనాధికారం క్రింద ఈ ఉత్తర్వు జారీ చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది.

చక్కెరధరపై ఎక్సయిజుసుంకం పెంచడానికి యు. పి. ఎన్నికలకు ముడిపెడుతూ ప్రతిపక్షసభ్యులు చేసిన ఆరోపణలను వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ ఖండిస్తూ, ప్రభుత్వ ప్రకటన సభకు ఎందుకు నివేదించబడలేదో తాము విచారణ జరపగలమని చెప్పారు.

అంత సభాపతి, గతవారాంతంలో జారీ చేసిన ఉత్తర్వును నేడు సభకు నివేదించకపోవడం అసమంజసమని వ్యాఖ్యానించారు. దీనిపై మంత్రి క్షేమాపణ చెప్పుకొనాలని ప్రతిపక్ష సభ్యులు వాదించారు.

సంస్థా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా ఈ సమస్యను సభలో ప్రస్తావిస్తూ, పార్లమెంటు సమావేశంలో ఉండగా ఎక్సయిజు సుంకాన్ని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేయడంలోని అవుచిత్యాన్ని గురించి ప్రశ్నించారు. యు. పి. ఎన్నికలకుగాను చక్కెర ఫ్యాక్టరీల యజమానులనుంచి అధికారపక్షం రు 5 కోట్లు మొత్తాన్ని సంపాదించినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు.

ప్రభుత్వ చర్య సభను మోసగించాడమేనని, దీనిపై సభాపతి తీర్పు ఇవ్వాలని శ్రీ ఎ.బి. వాజపేయి (జ. సం.) కోరారు. ఈ చర్య అత్యంత ప్రమాదకర పరిణామాలకు దోపతీయగలదని శ్రీ మధులిమాయే (సోప) హెచ్చరించారు.

పలువురు కాంగ్రెస్ సభ్యులు నిరసన తెలియజేస్తుండగా యు.పి ఎన్నికలకు ముందు 11.5 కోట్ల లాభం సంపాదించుకోవడానికి చక్కెర మిల్లులకు అనుమతి ఇచ్చినట్లు ఒక బొంబాయి వారపత్రిక చేసిన ఆరోపణను శ్రీ లిమాయే ప్రస్తావించారు.

ప్రభుత్వ వైఖరిని వివరించడానికి మంత్రి లేవగా, సభాపతి తీర్పు ఇవ్వాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టారు.

ప్రభుత్వం కేవలం ఉత్తర్వు ద్వారా సుంకాన్ని పెంచిందనీ, ఆర్డినెన్సునయినా జారీచేయలేదనీ శ్రీ మిశ్రా అన్నారు.

ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ మాట్లాడుతూ పార్లమెంటు సమావేశంలో ఉండగా ఎక్సయిజు సుంకాన్ని తప్పుగా మోసంతో పెంచారా లేదా అనే విషయాన్ని సభాపతి నిర్ణయించవలసి ఉన్నదన్నారు. ఇది రాజ్యాంగవిరుద్ధమైన చర్యఅన్నారు. ప్రభుత్వచర్యవల్ల పార్లమెంటు హుందా కించపడిందని శ్రీ హెచ్. ఎం. బెనర్జీ అన్నారు.

సభాపతి మాట్లాడుతూ మంత్రి ఏమి చెబుతారో ముందుగా తాము వినవలసి ఉన్నదన్నారు. వారు చెప్పేది వినకుండా ఎవరినీ ఖండించలేమన్నారు.

మంత్రి మాట్లాడుతూ, తనకుగల పరిమితాధికారం క్రింద ప్రభుత్వం ఈ ఉత్తర్వును జారీ చేసిందని ఆర్డినెన్సును జారీ చేయలేదని, ఈ ఉత్తర్వు సరియైనదేనని చెప్పారు. అయితే ఈ ఉత్తర్వు నకలును సభకు ఎందుకు నివేదించబడలేదో తమకు తెలియదని ఈ విషయంపై విచారణ జరపగలమని చెప్పారు.

అలా చేయకపోవడం అసమంజసత్వం అని సభాపతి వ్యాఖ్యానించారు.

—— :o:——

రాజాజీ వర్ధంతికి ప్రత్యేక తపాలా బిళ్ల

న్యూఢిల్లీ, డిశంబరు 17 : తంతి — తపాలాశాఖవారు డిశంబరు 25 న రాజాజీ లోని వర్ధంతి లోజున ప్రత్యేకంగా తపాలాబిళ్ల జారీచేస్తున్నారు. దీని ఖరీదు 20 పైసలు.

బీహార్ మంత్రులపై పార్టీలో విమర్శలు

పాట్నా, డిశంబరు 17 : బీహార్ శాసన సభ కాంగ్రెస్ పార్టీ సమావేశం, గఫూర్ మంత్రివర్గం ఏర్పడిన తర్వాత ప్రథమంగా నే డిచ్చట సమావేశమైనప్పుడూ, పెక్కుమంది శాసన సభ్యులు "అవినీతిపరులైన మంత్రులపై" తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కొందరు మంత్రులు తమ అవినీతి చర్యల ద్వారా లేదా అసమర్థతవల్ల పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారన్న ఆరోపణలు జరిగాయి, రాష్ట్రాన్ని పెక్కు సమస్యలు ఎదుర్కొంటూ వుండగా ముఖ్యమంత్రి పార్టీ సహాయం, సంహాలు పొందకపోవడం పట్ల కొందరు సభ్యులు తమ అసంతృప్తిని వెల్లడించారు.

ఈ విషయాలలో తనకు తగిన స్వేచ్ఛను ఇవ్వాలని తన మీద పూర్తి విశ్వాసాన్ని కలిగి వుండాలని సభ్యులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది.

సమ్మెలు, ప్రమాదాలవల్ల రైల్వేలకు రు. 13 కోట్లు నష్టం

న్యూఢిల్లీ, డిసెంబరు 17 : గడచిన సంవత్సరంగా సమ్మెలు, ప్రమాదాలవల్ల రైల్వేలకు 13 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లినట్లు అంచనా వేయబడిందని నేడు రాజ్య సభలో తెలియ జేయబడింది.

ఇందులో 1973 ఆగస్టులో లోకోరన్నింగ్ సిబ్బంది సమ్మెవల్ల 8.75 కోట్ల రూపాయల నష్టం వచ్చింది.

ఇరాన్ విదేశాంగమంత్రి శ్రీ అబ్బాస్-అలి ఖలదారీ 10 వ తేదీన రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకొన్నారు.

వ్రాసే కాగితం, అచ్చు కాగితాల కొరత: లోక్‌సభలో శ్రీ యాదవ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 17 : వ్రాసే కాగితానికీ అచ్చుకాగితాలకూ ప్రస్తుతం ఏర్పడిన కొరత ఇలాగే ఇంకా కొనసాగెయెడల, విద్యాసంస్థలకు పాఠ్యపుస్తకాలూ, ఎక్సర్‌సైజు పుస్తకాలని నష్టాలు చేయటానికి విఘాతం కలుగవచ్చునని నేడు లోక్‌సభలో విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ డి. పి. యాదవ్ పేర్కొన్నారు.

పుస్తకాలను ముద్రించి ప్రకటించే సంస్థలకి వ్రాత కాగితాన్ని, ముద్రణ కాగితాన్ని తగినంత మేర నష్టాలు చేయటానికి వీలుగా, వాటి ఉత్పత్తిని పెంచటానికి, పారిశ్రామిక అభివృద్ధి మంత్రిత్వం తగుచర్యలు తీసుకుంటున్నది, అని శ్రీ నవల్ కిశోర్ శర్మకి లిఖిత పూర్వక సమాధానంతో ఆయన తెలియచేశారు.

బొగ్గు సేకరణ మెరుగుపడటంతోను, విద్యుచ్ఛక్తి కోతలను తొలగించి తిరిగి యథాపూర్వంగా విద్యుచ్ఛక్తిని సప్లయి చేయటంతోను, కాగితం ఉత్పత్తి వచ్చే మాసాలలో పెరుగగలదనే ఆశాభావమును శ్రీ యాదవ్ వ్యక్తం చేశారు.

ఢిల్లీలో వ్యభిచార గృహం నడుపుతున్న అగ్నిమాపకదళం అధికారి అరెస్టు

న్యూఢిల్లీ, డిసెంబరు 17: వ్యభిచార నేర నిరోధక చట్టం కింద న్యూఢిల్లీ అగ్నిమాపక దళం అధికారి శ్రీ ఎం. ఎం. శర్మను ఆయన భార్యను, మరి నలుగురిని నిన్న ఇక్కడ పోలీసులు అరెస్టు చేశారు.

అగ్నిమాపక దళ కార్యాలయ ఆవరణలోగల శ్రీ శర్మ ఇంటి పై దాడి చేసి పోలీసులు ఈ అరెస్టులు జరిపారు. శ్రీ శర్మ దంపతులు రైల్వే రక్షక దళానికి చెందిన ఒక కానిస్టేబిల్ (శ్రీమతి శర్మ సోదరుడు) సహాయంతో వ్యభిచార గృహాన్ని వీరు అక్కడ నడుపుతున్నట్లు ఆరోపించబడింది.

అరెస్టయిన వారిలో ఈ కానిస్టేబిల్ కూడా ఉన్నాడు. పోలీసులు ఆయన ఇంటిపై దాడి చేసి, ఆయన భార్య పేర లక్ష రూపాయలు బ్యాంకు డిపాజిట్టు వున్నట్లు చూపించి రసీదులు వుండడం, టెలివిజన్, రిఫ్రిజిరేటర్, టేప్‌రికార్డర్, రేడియోగ్రామ్ వంటి విలాస వస్తువులు కూడా అక్కడ వుండడాన్ని కనుగొన్నారు.

అగ్నిమాపక దళం అధికారి ఇంటిలో వ్యభిచార వృత్తిలోకి దింపడానికి తెచ్చిన నలుగురు బాలికలను, తాము రక్షించినట్లు పోలీసులు చెప్పారు. వీరు నలుగురు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారని, వీరిలో ఒక బాలిక అంతకు ముందు తప్పించుకుని వచ్చి పోలీసులకు సమాచారం చెప్పిన దరిమిలా దాడి జరిగిందని పోలీసులు చెప్పారు.

ఈ నలుగురు బాలికలను పెండ్లి చేసుకుంటానని ఆశ పెట్టి ఢిల్లీ తీసుకువచ్చి వ్యభిచార గృహానికి అప్పగించిన వ్యక్తికోసం పోలీసులు ఇప్పుడు గాలిస్తున్నారు.



ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును అభినందించడానికి 14వ తేదీన జంటనగరాలలో పలు సంస్థల తరపున సభ జరిగింది. ఆ సభలో శ్రీ వెంగళరావు ప్రసంగిస్తున్న దృశ్యం

ఐరోపా ఆర్థిక విపణిలో భారత వాణిజ్య సహకార ఒప్పందం

బ్రసెల్స్, డిసెంబర్ 17: తమ వాణిజ్య ఆర్థిక సమస్యలను గురించి పరిశీలన జరపడానికాను ఉన్నతాధికార సంయుక్త సంఘాన్ని ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన ఒక ఒప్పందం పై భారత, ఐరోపా సమిష్టి విపణిలు నేడిక్కడ సంతకాలు చేసినవి. తమ సంఘ సభ్యరాజ్యాలు కాని దేశంతో ఐరోపా సమిష్టి విపణి వాణిజ్య సహకార ఒప్పందం కుదుర్చుకోవడం ఇదే ప్రథమం.

ఈ అయిదేళ్ల ఒప్పందం పై భారత వాణిజ్యమంత్రి శ్రీ డి. పి. చట్టోపాధ్యాయ, ఈ ఏడాది ఐరోపా సమిష్టి విపణి మండలి అధ్యక్షుడు, డేనిష్ విదేశ వాణిజ్య వ్యాపారమంత్రి శ్రీ ఇగార్ ఒర్గార్డ్ ఐరోపా సమిష్టి విపణి విదేశ వ్యవహారాల కమిషనర్ జర్ క్రిస్టోఫర్ సాన్యలు సంతకాలు చేశారు.

అయిదేళ్ల కాలం పూర్తి అయ్యాక ఈ ఒప్పందం ఏటా దానంతటదే పునరుద్ధరించబడుతుంది. అయితే ఆరు నెలలనోటీసుతో ఏకపక్షమైన రద్దు చేసుకోవచ్చు.

సంయుక్త సంఘానికి ఈ ఒప్పందం కింద ఇచ్చిన అధికారాలను బట్టి, ఉభయ పక్షాలు దీర్ఘకాలిక ప్రాతిపదిక పై, హేతుబద్ధమైన విధంగా వాణిజ్యం మార్చిడికి పథకం రూపొందిస్తాయి. ఈ సంఘం ఉప సంఘాలను ఏర్పాటు చేసుకొనవచ్చు. సుంకాలు తదితర సంబంధమైన అంశాలు అనమానాతలను పరిశీలించి, తమ వాణిజ్యం మార్కెటింగ్ పద్ధతులలో అభ్యుదయ విధానాలు అవలంబిస్తే పిఫార్సులు చేస్తుంది.

జనుము, కొబ్బరి పీచు, ప్రత్తి, వస్త్రాలు కుటీర పరిశ్రమల వస్తువుల పై భారత్‌లో కుదుర్చుకున్న ఇంకా కుదుర్చుకోవలసిన ఒప్పందాలు సక్రమంగా నిర్వహించబడేటట్లు చూడటం ఈ సంఘం ప్రత్యేక విధులలో ఒకటి.

ఆర్థిక రంగంలో సహకారవిధానాలను కల్పించి ఐరోపా ఆర్థిక విపణికి, భారత్‌కు మధ్య పరస్పర ప్రయోజనకరమైన సహకారానికి అనుకూలమైన వాతావరణాన్ని పుష్టిగా చేసే సహకారం మార్చిడి కూడా ఈ సంఘం లక్ష్యాలపాలలో ఒకటి. ఐరోపా ఆర్థిక సమాజ మొత్తం ప్రపంచ వాణిజ్యంలో 40 శాతం నమోదవుతుంది. భారత్ తన దిగుమతులలో 20 నుంచి 25 శాతం వరకు ఐరోపా ఆర్థిక విపణి పై ఆధారపడుతుంది.

ఢిల్లీలో చలిగాలి: నలుగురు మృతి

న్యూఢిల్లీ, డిశంబరు 17 : రాజధానిలో చలిగాలి వివరీతంగా వుంది. గత రాత్రి నలుగురు మరణించినట్లు పోలీసుల ద్వారా తెలియవచ్చింది. నిన్న సాయంకాలం ఉరుములతో వర్షం కురిసింది. రాత్రికి వివరీతంగా చలిగాలి కొట్టింది.

"దుస్తులూ, పోజూ అన్నీ సరిపోయాయ్! ఒక్క కళ్ళజోడు కూడా పెట్టారంటే అచ్చం మంత్రిలా ఉంటారు సార్!"

సహకార చక్కెర ఫ్యాక్టరీలకు కొన్ని పన్నులమినహాయింపు

— సుప్రీంకోర్టు సమర్థన

న్యూఢిల్లీ, డిశంబరు 17 : ఆంధ్రప్రదేశ్ తెరుకు సప్లయి కొనుగోలు క్రమబద్ధం చట్టంలోని 21(3) సెక్షన్ కింద కొన్నిరకాల పన్నుల చెల్లింపులో మినహాయింపులు సహకార రంగంలోని చక్కెర ఫ్యాక్టరీలకు మాత్రమే ఇస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన నిర్ణయం చెల్లగలదని సుప్రీంకోర్టు ధర్మాసనంవారు మెజారిటీ తీర్పు చెప్పారు.

ఏ రకమైన చక్కెర ఉత్పత్తి దారులకు అయినా మినహాయింపు ఇచ్చే అధికారం ఈ చట్టంలోని పై సెక్షన్ కింద రాష్ట్ర ప్రభుత్వానికి వుంది. రాజ్యాంగ రీత్యా ఇది చెల్లగలదని ఇరువురలో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. కాని ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ కొన్ని గిట్ పిటీషనులు, ఆంధ్రప్రదేశ్ షుగర్సు లిమిటెడ్ వారు తదితరులు అప్పీలు చేశారు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. రే, న్యాయమూర్తులు శ్రీ హెచ్. ఆర్. ఖన్నా, శ్రీ అలగిరిస్వామి లతోగూడి ఈ రిట్ పిటీషన్లను, అప్పీలును డిస్‌మిస్ చేశారు. దాని న్యాయమూర్తులు శ్రీ కె. కె. మాథ్యు, శ్రీ పి. ఎన్. భగవతి గార్లు ఏకీభవించలేదు. ప్రభుత్వ నిర్ణయం సహకార రంగంపట్ల సుముఖంగా వుందని, ఇది చట్టం లక్ష్యాలకు విరుద్ధమని, చట్టరీత్యాపున్న విచక్షణాధికారానికి సంబంధించని అంశాల మీద ఒకరిగిందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

—— :o:——

ఎం. పి. అసెంబ్లీ ఉపఎన్నిక జనసంఘ్ విజయం

ఇండోర్, డిశంబరు 17: మధ్యప్రదేశ్ శాసనసభకు మహిద్‌పూర్ నుంచి జరిగిన ఉప ఎన్నికలో జనసంఘం అభ్యర్థి శ్రీ బేరూలాల్ పటీదార్ ఎన్నికైనారు. పూర్వం ఇది కాంగ్రెసు సీటు. ఆరుగురు పోటీ చేశారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథీ ఉజ్జయిని, మహిద్‌పూర్ నుంచి అసెంబ్లీకి ఎన్నికైనారు. అందులో మహిద్‌పూర్‌కు రాజీనామా చేయడంలో ఈ ఉపఎన్నిక అవసరమైంది.

ట్రివేండ్రం, డిశంబరు 17 : కేరళలో నిన్న బీడిపన్ను లభించనందున మూసివేసిన 25 బీడిపన్ను ఫ్యాక్టరీలు రేపు నేటి నుంచి పని చేయడం ప్రారంభించాయి.

పదవులకోసం ప్రత్యేక ఆంధ్ర ఉద్యమానికి వెన్నుపోటు

— విశాఖజిల్లా జై ఆంధ్ర ఫ్రంటు నిశిత విమర్శ

విశాఖపట్నం, డిశంబరు 17 : ప్రత్యేక ఆంధ్ర ఉద్యమాన్ని వెనుకచేసి యుప్పుడు ఏమీ సంబంధ పనస్సంకోచం లేకుండా అధికారంలోనికి పదవులోనికి వెళ్లిపోకూర్చున్న వ్యక్తులని తీవ్రంగా గర్హిస్తూ, విశాఖపట్నం జిల్లా జై ఆంధ్ర ఫ్రంటు మహాసభ నిన్న ఇక్కడ సమావేశం అయి, ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఇప్పుడు పార్లమెంటులో ప్రవేశపెట్టబడ్డ బిల్లులో పొందుపరచినట్టి ఆరు అంశాల పథకం ప్రాథమిక హక్కులకి భంగకరం అనీ, అయిదు సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిసివున్నవిూదట తెలంగాణా, ఆంధ్ర ప్రాంతంలో ఏ ప్రాంతంవారు కోరినా, వేరుపడిపోవచ్చునని 1956 లో అప్పటి ప్రధానమంత్రి చెప్పినదానికి, ఈ ఆరు సూత్రాల పథకం వ్యతిరేకంగా వుందనీ పై తీర్మానంలో పేర్కొనబడింది.

బిల్లును పరిశీలించటం అవసరమని సిందిగా ఈ సమావేశంవారు పార్లమెంటుకు అభ్యర్థన చేశారు. ఆ బిల్లుస్థానే, రాష్ట్రమును రెండుగా విభజించేయకు జేడీ బిల్లుని ప్రభుత్వం ప్రవేశపెట్టవలసినదిగా వారు కోరారు.

తిరుమలలో ముఖ్యమంత్రి

తిరుమల, డిశంబరు 17 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి ఉదయం యిక్కడకు వచ్చినప్పుడు ఆయనకు ఆలయ మర్యాదలతో మనస్వాగతం యిచ్చారు. దేవాదాయశాఖ మంత్రి శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు, పురపాలక శాఖ మంత్రి శ్రీ వల్లా సుబ్బారాయుడు, చిత్తూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎ. వల్లియప్పన్, జిల్లా శాసన సభ్యులు ముఖ్యమంత్రికి స్వాగతంయిచ్చారు.

విద్యుత్ సిబ్బందికోర్కెలు నేడో రేపో పరిష్కారం: మంత్రిరాజారావు ఆదేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 17 : ఆంధ్రప్రదేశ్ విద్యుత్‌మండలి ఉద్యోగుల సహేతుక మయిన కోర్కెలను సానుభూతితో పరిశీలించి, రెండు మూడు రోజులలోగా వారితో ఒప్పందానికి రావలసిందని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి శ్రీ జి. రాజారావు నేడు విద్యుత్‌మండలి అధ్యక్షుడు శ్రీ కె. వి. శ్రీనివాసరావును, కార్యదర్శి శ్రీ ఉమాపతిరావును ఆదేశించారు.

ఉద్యోగులు వేరు సంఘాలలో వుండకుండా ఒకే సంఘం తో చేరితే, త్వరలో పునర్నిర్మాణం గానున్న విద్యుత్‌మండలిలో ఉద్యోగుల ప్రతినిధికి స్థానం యిస్తామని కూడా చెప్పవలసిందని మంత్రి వారికి ఒక సూచన చేశారు.

విద్యుత్‌మండలి ఉద్యోగులు యిప్పుడు కొన్ని గుర్తింపబడిన, కొన్ని గుర్తింపబడని సంఘాల్లో వున్నారు. అధ్యక్షుని కాలం చాలా భాగం, వారి సాంకేతిక ప్రవీణులయినా నిర్మాణ కార్యక్రమం పై లగ్నం చేయడానికి వీలులేకుండా, ఉద్యోగుల తగాదాలను విచారించడంతో సరిపోతున్నది. అందువల్ల అధ్యక్షుడు సాంకేతిక విషయాలే చూసుకుంటూ, తగాదాల వ్యవహారాలకు ఒక ప్రత్యేకాధికారిని నియోగించే సూచన కూడా మంత్రి చేస్తున్నట్లు తెలుస్తున్నది.

మంత్రి శ్రీ రాజారావు నేటి సాయంత్రం హిమయత్ నగర్‌లోని తమ బసలో విద్యుత్‌మండలి అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీ ఉమాపతిరావుతో ఒక గంట సేపు విద్యుత్‌మండలి సమస్యలను గురించి మాట్లాడారు.

విద్యుత్ సరఫరాలో అదృశ్యం అవుతున్న 28 శాతం విద్యుత్ వినియోగం (ద్రవ్యాన్ని రాబట్టడానికి గట్టికట్టుదిట్టాలు చేయాలని కూడా మంత్రి వారికి తెలిపారు.

శ్రీ రాజారావు చేవెత మగ్గాల శాఖా మంత్రిగా వున్నప్పుడు నూలుమరల్లోని ఉద్యోగులు ఒక సంఘంలో చేరేట్లు చేసిఆయా కర్మాగారాల పాలకవర్గాల్లో ఉద్యోగుల ప్రతినిధులకు స్థానం యిప్పించారు. అదేవిధంగా విద్యుత్‌మండలి ఉద్యోగులకు కూడా పాలకవర్గంలో ప్రాతినిధ్యం యిప్పించడానికి ఆయన పూనుకున్నారు.

—— :o:——

కొత్త మంత్రులు : 7 వ తేదీన ప్రమాణస్వీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 17: ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో రెండవ దశలో వచ్చే ఏడెనిమిది మంది మంత్రులు ప్రమాణస్వీకరం, ఇప్పటి అంచనాలనుబట్టి జనవరి 7వ తేదీన జరగవచ్చునని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ దశలో ఇంతకుపూర్వం ప్రాతినిధ్యం లభించని వర్గాలకు, జిల్లాలకు ప్రాతినిధ్యం లభించవచ్చు. అందులో కొండ జాతులకు, మహిళలకు, బలహీన వర్గాలకు ఇతర వర్గాలకు ప్రాతినిధ్యం రాగలదు.

శాసనసభ సమావేశాలు పది రోజులు ఉన్నా యనగానైనా రెండవ దశ మంత్రులు రాకపోతే సభలో వారు యిబ్బంది పడవలసి వస్తుంది. కనుక అందుకు వీలుగానే మరికొందరు కొత్త మంత్రులు ప్రమాణస్వీకారం జరుగుతుంది. దానితో మంత్రివర్గ నిర్మాణం పూర్తికావచ్చు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పర్యటన నుంచి రాజధానికి వచ్చాక, దానిని గురించి పరిశీలించవచ్చు. డిశంబరు 26న ఢిల్లీ వెళ్లినప్పుడు కాంగ్రెసు అధ్యక్షుల ఆమోద ముద్ర కూడా కొత్త మంత్రుల జాబితాకు తీసుకోవచ్చు.

ప్రదేశ్ కాంగ్రెసు సంఘం కూడా జనవరి 1వ తేదీకి వచ్చేటట్లు చేసి, కాంగ్రెసు సంస్థ, ప్రభుత్వము కలిసి పనిచేసే వాతావరణం కలిగించడానికి ఆయన కంకణం కట్టుకున్నారని వారి అప్తులు చెబుతున్నారు.

ఉస్మానియా సంఘటనలపై ప్రభుత్వ కార్యదర్శికి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 17 : విద్యార్థి పరిషత్ కార్యకర్తలపై పాశవికంగా జరిగిన దాడుల పట్ల నిరసన తెలపడానికి నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు నేడు పరిషత్ ఆధ్వర్యాన పూర్వగింపు జరిపారు.

గడచిన ఆదివారంనాడు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో జరిగిన రెండు సంఘటనల్లో ముగ్గురు విద్యార్థులకు కత్తిపోట్లు తగిలాయి.

నేటి పూర్వగింపు నిజాం కళాశాల నుంచి బయలుదేరి సచివాలయం దగ్గర ముగిసింది. శ్రీయుతులు టి. మహేంద్రనాథ్, బి. సూర్‌దాస్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, రామమోహన్‌రావు నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలుసుకొని ఒక వినతి పత్రం సమర్పించింది. విశ్వవిద్యాలయంలో వాతావరణాన్ని విచ్ఛిన్నం చేస్తున్న తీవ్రవాద శక్తులపై తక్షణం చర్య గైకొనాలని విద్యార్థులు ఆ వినతి పత్రంలో కోరారు. ప్రభుత్వం త్వరగా చర్య గైకొనకపోతే ఆత్మ రక్షణ కోసం విద్యార్థులే చర్య గైకొనవలసి వస్తుందని వారు హెచ్చరించారు.

వినతిపత్రం సమర్పణ తర్వాత సచివాలయం గ్రౌండ్స్‌లో జరిగిన సభలో విద్యార్థి పరిషత్ కార్యకర్తలు శ్రీయుతులు వెంకట రమిరెడ్డి, రాములు తదితరులు విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు.

యిదిలా ఉండగా, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో కళాశాలలు మూతపడటంతో నేడు విశ్వవిద్యాలయం ఆవరణ కళావిహీనంగా గోచరించింది. కత్తిపోట్లు సంఘటనలు జరిగిన దరిమిలా ఆవరణలోని కళాశాలలను తిరిగి తెలియచేసేవరకు మూసివేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు. సాయుధ పోలీసులు, గస్తీ తిరుగుతున్న కార్లుమినహా ఆవరణలో మరేమీ కనిపించలేదు. హాస్టల్స్‌లోని విద్యార్థులను నేటి సాయంత్రం 4 గంటలకల్లా ఖాళీ చేయవలసిందని వార్డెన్ ఉత్తర్వు చేసినందున విద్యార్థులు మూటాముల్లె సర్దుకుంటూ కనిపించారు.

ఉస్మానియా ఆవరణలో తిరిగి అల్లరులు చెలరేగకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలన్నీ గైకొన్నారు.

—— :o:——

పారిశ్రామికవాడలు : మంత్రి బసిరెడ్డి హామీ

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, డిశంబరు 17: రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలలో పబ్లిక్ రంగంలో పెద్ద పరిశ్రమలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించగలదని, దీనివల్ల ఆ ప్రాంతంలో ఉపాధికల్పన అవకాశాలు పెరిగి ఆర్థికాభివృద్ధికి దారితీయగలవని పరిశ్రమల మంత్రి శ్రీ పి. సిరెడ్డి ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని యిప్పుడూ పారిశ్రామిక సహాయాన్ని సద్వినియోగం చేసి తగిన అభివృద్ధిని సాధించగలమన్నారు. రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉందని పారిశ్రామికాభివృద్ధితోపాటు విద్యుత్తు ఉత్పత్తిని కూడ పెంచవలసి ఉందన్నారు పరిశ్రమలకు అవసరమైన ఎముడిపదార్థాలకు సంబంధించి సర్వే పనులే జరుగుతుందని, ఇందులకు సంబంధించిన దేశాలు వాని

గంటల పంచాంగం

శ్రీ ప్రమాదినామ సం. మార్గశిర బ. నవమి :
1973 వ సం. డిశంబర్ 18 మంగళవారం
మంగళ : బ. నవమి : ప. 10.17, హస్త : ప. 3.20, వర్జ్యం : రా. 11.44 మొదలు 1.25 వరకు,
1973 వ సం. డిశంబర్ 19 బుధవారం
బుధ : బ. దశమి : ఉ. 10.49 చిత్త : సా. 4.32, వర్జ్యం : రా. 10.32 మొదలు 12.15 వరకు.

శవలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకును దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మవిధముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ప్రమాదినామ సం. మార్గశిర బ. నవమి
మంగళవారం

రైల్వే సమ్మె

—:o:—

విమానం సర్వీసులు సరిగ్గా నడవక పోతే ఇబ్బందిపడే వారు సామాన్య ప్రజలుకారు. రైలు బళ్లు కాని, బస్సులుకాని సక్రమంగా వెళ్లక పోతే కష్టపడేది సామాన్య ప్రజలే. అందుచేత రైల్వేసమ్మె ఏదయినా వచ్చేట్లుంటే అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకొనటం చాలా అవసరం. ప్రస్తుతం ఉత్తర భారత దేశ ప్రాంతంలో 'లోకో' సిబ్బంది సమ్మె పెద్ద దయిపోయే సూచనలు కనిపిస్తున్నాయి యూనియన్ నాయకులు తమ సమ్మె విజయవంతంగా జరుగుతుందని చెబుతున్నారు. అధికారులు బళ్లు సక్రమంగానే వెడుతున్నాయంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం నడుచుకొనటంలేదని యూనియన్ నాయకులు కొందరు ఆరోపిస్తున్నారు. ఇది చిన్న ఆరోపణ కాదు. డ్యూటీ కాలం పరిమితులు, సమ్మెలలో ఇంతకి ముందు పాలుగొన్న వారి మీద క్రమశిక్షణ చర్యలు ఈ హామీలలో ఇమిడిఉన్న అంశాలని కార్మిక సంఘ ప్రతినిధులు చెప్పేదానిని పట్టి ఊహించవచ్చు. నిజంగానే ప్రభుత్వం వీటి విషయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకొనలేక పోతే కార్మిక సంబంధాలు చెడిపోవటం మరింత తేలిక అవుతుంది. రైల్వే శాఖాధికారి ఒకరు లోకో సిబ్బంది మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రాకి ఇచ్చిన మాటని నిలబెట్టుకొనటం లేదని అంటున్నారు. మూడు సంవత్సరాల దాకా తాము ప్రత్యక్ష చర్యలు ఏవీ తీసుకోమని సిబ్బంది ప్రతినిధులు మాట ఇచ్చినట్లు ఈ అధికారి ఆరోపిస్తున్నారు. ప్రజల జీవితానికి సంబంధించిన ఎటువంటి కార్యక్రమమైనా కేవలం అందులో పని చేసే వారికి దానిని నిర్వహించేవారికి పరిమితమయి ఉండేది కాదు. రైలు బళ్లు, తపాలా సర్వీసులు మొదలయినవి ప్రజలందరూ వాడేవి. ఇది సరిగ్గా నడవకపోతే దేశంలో వారందరూ నష్టపోతారు. ఈ సత్యాన్ని నిర్వాహకులు, కార్మికులు అందరూ గుర్తించవలసిందే. నేటి పరిస్థితులని పట్టి నిత్యావసరాలకి పనికి వచ్చే వస్తువుల రవాణా ఏ మాత్రం కుంటుపడినా ధరలు మరింత పెరుగుతాయని చెప్పవచ్చు. కార్మిక సంఘాల నాయకులు, అధికారులు వీరందరూ కూడా ప్రజల శ్రేయస్సుని దృష్టిలో ఉంచుకొని మసులుకొనటం మంచిది. రైల్వే సమ్మె ప్రమాదం తప్పిపోగలదని ప్రజలలో ఎక్కువ మంది ఆశిస్తున్నారు.

పారిశ్రామిక వివాదాలు :

నిర్ణీత వ్యవధిలో పరిష్కారానికి యంత్రాంగం : రాష్ట్రాల కార్మికశాఖ మంత్రుల నిర్ణయం

న్యూఢిల్లీ, డిశంబరు 17 : పారిశ్రామిక వివాదాలను నిర్ణీత వ్యవధిలో పరిష్కరించడానికి వీలుగా ప్రత్యేక యంత్రాంగం ఉండాలని రాష్ట్రాల కార్మిక శాఖల మంత్రులు నిన్న యిక్కడ సమావేశై అంగీకరించారు.

ఈ సమావేశాన్ని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రఘునాథరెడ్డి ఏర్పాటుచేశారు.

వేతనాలు, బోనసు, కార్మికులపై అణచివేత చర్యలు, కార్మికులను ప్రోత్సహించే విధానాలు లేకపోవడం మొదలయిన సమస్యల ఫలితంగా పారిశ్రామిక అశాంతి నెలకొంటున్నదని, ఏ వివాదాన్ని అయినాసరే మూడు మాసాలలోగా పరిష్కరించాలని ఈ సమావేశం అభిప్రాయపడింది.

దేశంలో పారిశ్రామిక అశాంతిని సాధ్యమైనంత వరకు తొలగించడం ద్వారా ఉత్పత్తులను పెంచాలని భావించబడుతుంది.

పారిశ్రామిక సంబంధాల బిల్లును త్వరగా తీసుకురావాలని రాష్ట్ర మంత్రులు ఈ సమావేశంలో కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

మేనేజిమెంట్లలో కార్మికులకు ప్రాతినిధ్యం ఉండాలని, డైరెక్టర్ల బోర్డులో మేనేజిమెంటు నియమించే కార్మిక ప్రతినిధులకు బదులు కార్మికులు ఎన్నుకుని పంపేవారికి ప్రాతినిధ్యం ఇవ్వాలని రాష్ట్ర మంత్రులు చెప్పారు.

జీవన వ్యయం పెరిగినందున వ్యవసాయ కార్మికుల వేతనాలు కూడా పెంచాలని వీరు సూచించారు.

విద్యా వ్యవహారాలకు చట్టబద్ధమైన సంస్థ : ఉపాధ్యాయుల విజ్ఞప్తి

విజయవాడ, డిశంబర్ 17 : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం కార్యవర్గం నిన్న యిక్కడ శ్రీ పి. జగన్నాథం అధ్యక్షతన సమావేశమయింది. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి నివేదిక సమర్పించారు.

శ్రీ జంగం వెంగళరావు నాయకత్వాన మంత్రివర్గం ఏర్పడినందుకు కార్యవర్గం హర్షం వెలిబుచ్చింది.

స్థానికసంస్థలలో ప్రజా సంస్థలను సమీపలున ప్రజా ప్రతినిధులే నిర్వహించడానికి వీలుగా పంచాయితీలు, సమితులు, జిల్లా పరిషత్ స్వరూపాన్ని మార్చాలని కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది. అలాగే కనీసం ఉపాధ్యాయుల బదిలీ అధికారాన్ని జిల్లా పరిషత్ అధ్యక్షులకు సంక్రమింపజేయాలని, ఉపాధ్యాయ నియోజకవర్గాల నుంచి పట్టభద్ర నియోజకవర్గాలనుంచి 1974లో ఎన్నికలు స్వేచ్ఛగా సక్రమంగా జరుగడానికి వీలుగా చాయిదా వేయాలని కూడా కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. పరిషత్తులు, సమితులు, మున్సిపాలిటీలు అధికార పరిధి నుంచి విద్యా వ్యవహారాలను తొలగించి చట్టబద్ధమయిన విద్యా విషయక బోర్డుకు అప్పగించాలని కార్యవర్గం ఘనరాష్ట్రపతిని కోరింది. రాష్ట్రశాసన సభ రాబోవు సమావేశంలో సమగ్ర విద్యాచట్టాన్ని ప్రవేశపెడతామని కూడా ప్రభుత్వాన్ని కోరింది. సమ్మెకాలంలో ఉపాధ్యాయులపై జరిగిన దౌర్జన్యం, ఉద్యోగులను పీడించిన పద్ధతులు, సెస్పెన్షన్ గ్రేడులలోని ఇంటిలిజెన్సీ అంశాలు వంటి ఉపాధ్యాయ సమస్యలను సరియైన ప్రాధాన్యతనిచ్చి ముఖ్యమంత్రిని కార్యవర్గం అభ్యర్థించింది.

పశ్చిమాసియా శాంతి చర్చలలో సమితి ప్రమేయం

— ఇస్రాయిల్ వైఖరిపై ఈజిప్ట్ ఖండన

కైరో, డిసెంబరు 17: పశ్చిమాసియా సమస్య పరిష్కారానికి జెనీవాలో జరుగవలసిన శాంతి సమావేశం మూడు రోజులు ఆలస్యం కావటానికి, కొంతవరకు ఇజ్రాయిల్‌దే బాధ్యత అని ఈజిప్టు నిన్న ఆరోపించింది.

జెనీవాలో శుక్రవారం జరిగే పశ్చిమాసియా శాంతి సమావేశాన్ని ఐక్యరాజ్య సమితి అధ్వర్యంలో నడిపించాలని మొన్న రాత్రి సమితి భద్రతా మండలి చేసిన తీర్మానాన్ని అధికార పత్రిక అహరామ్ అల్‌అహ్రామ్ దినపత్రిక ఆమోదిస్తూ వ్రాసింది.

జెనీవా శాంతిసమావేశాలలో ఐక్యరాజ్య సమితి మరింత హెచ్చు అయిన నిర్దుష్టమైన పాత్రని ఇవ్వటానికి, యిది ఒక ముఖ్యమైన ప్రయత్నంగా ఆ పత్రిక పేర్కొన్నది.

మొదటి నుంచీ పరిష్కార ప్రయత్నంలో అంతర్జాతీయ సమాజాన్ని దూరంగా వుంచి సరాసరి సంప్రతింపులే జరగాలని పట్టుబట్టి తన వైఖరికి అనుగుణంగా యూ శాంతి సమావేశాలలో కూడా సమితి ప్రమేయమైన పాత్ర నిర్వహించకుండా చేయటానికి ఇజ్రాయిల్ ప్రయత్నించింది అని అల్‌అహ్రామ్ అన్నది.

అమెరికా, రష్యాలు పాల్గొంటే సరాసరి ద్విపక్ష సంప్రతింపులు ఆవశ్యకం నివారించబడుతుంది. గాని, అంతర్జాతీయ సమాజానికి చర్చలలో ప్రాతినిధ్యం వచ్చినట్లు కాజాలదు అని అల్‌అహ్రామ్ పత్రిక తన సంపాదకీయంలో వ్రాసింది. పశ్చిమాసియాలో న్యాయసహితమైన శాంతి రావటంలో, అంతర్జాతీయ సమాజంలోని అనేక సభ్య దేశాలకి ఉమ్మడి ఆసక్తి ప్రయోజనాలు వున్నవని తన సంపాదకీయములో పేర్కొన్నది.

ఇస్రాయిల్ మంత్రివర్గ ప్రత్యేక సమావేశం

గత అర్ధరాత్రి వేళకి కొద్ది ముందుగా ఇజ్రాయిల్ ప్రధానమంత్రి శ్రీమతి గోల్డా మెయిర్, ఇజ్రాయిల్ మంత్రి మండలి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారని, అధికార వర్గాలు తెల్పినై.

ఆ సాయంకాలం అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీకిసింగర్‌తో తాము జరిపిన సంభాషణల గురించి తెలియచేసే నిమిత్తం శ్రీమతి గోల్డామెయిర్ యీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తూ కబురు చేశారని ఆ వర్గాలు తెల్పినవి.

జెనీవా మహాసభ విజయానికి ఐరోపా సమిష్టి విఫణితోడ్పాటు

కోపెన్‌హెగన్, డిశంబర్ 17 : ఐరోపా విఫణి దేశాల మధ్య పెరుగుతున్న ఐక్యత పశ్చిమాసియా పరిస్థితిని పటిష్టం చేయడానికి ఐరోపా, అమెరికాల మధ్య సంబంధాలకు తోడ్పడగలదని 9 ఉమ్మడి మార్కెట్ దేశాల నాయకులు ఒక సంయుక్త ప్రకటనలో అంగీకరించారు.

అన్నిదేశాలస్వాతంత్ర్యం, భద్రతను, వివాదాల పరిష్కారానికి సమితి నియమావళిని గౌరవించే అంతర్జాతీయ శాంతి విధానాన్ని తాము బలపరుస్తున్నట్లు కూడా ఈ సంయుక్త ప్రకటన తెలిపింది.

వచ్చే జనవరి 1 నాటికి సభ్యదేశాలలోని పీడిత ప్రాంతాలకు సహాయ కల్పనకుగాను ఐరోపా సమిష్టి విఫణి ప్రాంతీయాభివృద్ధి నిధిని ఏర్పాటు చేయాలని కూడా ఈ నాయకులు అంగీకరించారు.

జెనీవాలో అరబ్ ఇజ్రేల్ శాంతి మహాసభ ఏర్పాటుకు ఐరోపా సమిష్టి విఫణి దేశాలు పాల్గొనే దేశాలు సాధ్యమైనంత త్వరలో న్యాయమైన, సుస్థిరమైన శాంతి సాధనకు అన్ని విధాలా కృషి చేయాలని ఈ సంయుక్త ప్రకటనకోరింది.

రంజీ టోఫీ :

కేరళపై ఆంధ్ర ఆధిక్యత

కొచ్చిన్, డిశంబరు 17 : ఆంధ్ర, కేరళ జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న రంజీ క్రికెట్ పోటీలో రెండవ రోజుగా నిన్న ఆట ముగిసే సమయానికి కేరళ జట్టు రెండవ ఇన్నింగ్సులో ఒక వికెట్ నష్టానికి 52 పరుగులు చేసింది. అంతకుముందు ఆంధ్ర జట్టు మొదటి ఇన్నింగ్సులో 9 వికెట్లకు 282 పరుగులు తీసి కేరళపై మొదటి ఇన్నింగ్స్ స్కోరులో 148 పరుగులు అధిక్యతను సంపాదించింది. ఆంధ్ర జట్టులోని హెచ్. రామప్రసాద్‌కు 13 పరుగులలో సెంచరీ తప్పిపోయింది. మోహన్ బాబా, శంకర్ జోడీ, రామప్రసాద్, కె. పి. ఆర్. మూర్తి, కలిసి ఆంధ్ర జట్టుకు 152 పరుగులు సాధించారు.

విదేశాలనుంచి ఆయుధాల కొనుగోలుకు పాక్ యత్నం

— భుట్టో ధృవీకరణ

ఇస్లామాబాద్, డిసెంబర్ 17: పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరా నిషేధాన్ని అమెరికా ఎత్తివేయగలదని ఆశిస్తూనే, యితర దేశాలనుంచి తాము సైనిక సహాయం కోరుతున్నామని ప్రధాని భుట్టో ధ్రువీకరించారు.

తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రెండవ సంవత్సరం ముగిసిన సందర్భంగా నిన్న రాత్రి యిక్కడ విదేశీ విలేకరులతో మాట్లాడుతూ, ఈ సందర్భంగా ఫ్రాన్సు, పెక్కు అరబ్ దేశాలను సంప్రదించడం జరిగిందని ఆయన చెల్లడించారు.

ఒప్పందాల క్రింద బాధ్యత వున్నప్పటికీ ఆయుధాలను అమెరికా నిరాకరించినందున ఉపఖండంలో ఆయుధాలకు సంబంధించి భయం గొలిపే వ్యత్యాసం వున్నందున యితర చోట్లనుంచి పాకిస్తాన్ ఆయుధాలకొనుగోలు చేస్తే ఎవరూ అభ్యంతర పెట్టరాదని ఆయన అన్నారు.

భారత్ తన సైనిక బడ్జెట్‌ను పెంచుకుంటూ పోతున్నదని, సోవియట్ యూనియన్ నుంచి సహాయం పొందుతున్నదని ఈ పరిస్థితిలో ఆత్మరక్షణ కోసం ఆయుధాలను పాకిస్తాన్ కొనుగోలు చేస్తే భయం చెందనవసరం లేదని ఆయన చెప్పారు.

పాకిస్తాన్‌లో ఆయుధ కర్మాగారాల స్థాపనకు ఫ్రాన్స్‌లోను, అరబ్ సింధుశాఖ దేశాలతోను త్రిముఖ ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నదన్న వార్తలను గురించి ప్రశ్నించగా ఈ ప్రశ్నకు స్పష్టమైన సమాధానం యివ్వడానికి యింకా సమయం రాలేదని శ్రీ భుట్టో తెలిపారు.

—:o:—

వరిహద్దు సమస్యపై చర్చకు కర్నాటక పి. సి. పి. సమావేశానికి విజ్ఞప్తి

బెంగుళూరు, డిసెంబరు 17 : మహారాష్ట్రలోని "కన్నడిగులపై జరుగుతున్న అత్యాచారాలపై చర్చించేందుకు పి. సి. పి. అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కర్నాటక సి. సి. సి. అధ్యక్షుడు శ్రీ కె. హెచ్. రఘునాథ్‌కు కర్నాటక కాంగ్రెసు నిర్మాణ కార్యకర్తల మహాసభ అధ్యక్షుడు శ్రీ ఆర్. దయాసందసాగర్ (ఎం. ఎల్. ఎ) విజ్ఞప్తి చేశారు.

మహారాష్ట్ర—కర్నాటక సరిహద్దు వివాదంపై మహాజనసంఘం నివేదిక అమలును మహారాష్ట్ర వ్యతిరేకించినందున, మనం కూడా వ్యతిరేకించాలని యథాతథ పరిస్థితి కోసం ఒత్తిడి చేయాలనిఆయన అన్నారు.

తాము సంసిద్ధంగా వున్నట్టుకూడా వీరు తెలిపారు.

జెనీవా మహాసభలో పాల్గొనే దేశాలు సాధ్యమైనంత త్వరలో న్యాయమైన, సుస్థిరమైన శాంతి సాధనకు అన్ని విధాలా కృషి చేయాలని ఈ సంయుక్త ప్రకటనకోరింది.

శ్రీమతి గాంధి ఇరాన్ పర్యటన

టెహరాన్, డిశంబర్ 17: వచ్చే ఆకురాలు కాలంలో భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇరాన్‌లో అధికార పర్యటన జరుపుతారని అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసినట్టు 'టైహాన్' పత్రిక తెలిపింది.

ఇరాన్ రాజదంతులు ఆస్ట్రేలియాలో అధికార పర్యటన జరిపి తిరిగివస్తూ న్యూఢిల్లీలో ఆగగలరనికూడా ఆ పత్రిక తెలిపింది.

భూగరిష్ఠ పరిమితి చట్టాలు: లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిశంబరు 17: జాతీయ మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా ఇంతవరకు 16 రాష్ట్రాలు తమ భూగరిష్ఠ పరిమితి శాసనాలను సవరిస్తూ శాసనాలు ఆమోదించినవని నేడు లోక్‌సభకు తెలుపబడింది.

శ్రీ రామచంద్రన్ కాదన్న ప్రశ్నకు న్యాయసాయశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే సమాధానమిస్తూ, 14 రాష్ట్రాలకు ఆమోదించబడిన బిల్లులు చట్టాలైనవని చెప్పారు, మహారాష్ట్రలో శాసనసభ్యులు ఆమోదించిన ఈ బిల్లులకు రాష్ట్రపతి ఆమోదముద్ర పడాల్సి వున్నదని చెప్పారు.

అనుబంధప్రశ్నకు శ్రీ షిండే సమాధానమిస్తూ కొత్త శాసనాలవల్ల ఎంత మిగులు భూమి లభ్యమయినది తెలపాలని రాష్ట్రప్రభుత్వాలను కేంద్రం కోరిందని ఇంతవరకు కొన్ని ప్రభుత్వాలు మాత్రం సమాధానమిచ్చాయని 37 లక్షల ఎకరాలదాకా మిగులు భూమి ఉండవచ్చునని ఆ రాష్ట్రాలు సూచించినవని తెలిపారు.

పార్టీ ఫిరాయింపుల నిషేధం బిల్లు : రాజ్యసభచే సమిష్టి సంఘానికి నివేదన

న్యూఢిల్లీ, డిసెంబరు 17 : పార్టీ ఫిరాయింపుల నిరోధానికి సంబంధించిన 32వ రాజ్యాంగ సవరణ బిల్లును సమిష్టి పరిశీలక మండలికి పంపాలన్న లోక్‌సభ అభిప్రాయంతో నేడు రాజ్యసభ కూడా ఏకీభవించి, ఈ సంఘంలో సభ్యులుగా 22 మందిని నామినేట్ చేసింది.

ఈ బిల్లును సభలోని అన్నివర్గాలసభ్యులు మొత్తం మీద సమర్థించారు. జనసంఘం సభ్యుడు శ్రీ ఎ. పి. త్యాగి మాట్లాడుతూ, ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికలు జరిగేవరకు ఈ బిల్లును శాసనం కాకుండా ఆపివేయడం చేయడానికే బిల్లును సమిష్టి పరిశీలక సంఘానికి నివేదించాలని ప్రభుత్వం చూస్తున్నదని ఆరోపించారు.

దేశీయాంగమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ చర్చకు జవాబిస్తూ ఈ విమర్శకు కారణం ఏమిటో తమకు అర్థం కావడంలేదన్నారు. ఈ బిల్లును తొందరగా ముగించాలని ప్రభుత్వం చూస్తున్నట్లు లోక్‌సభలోసభ్యులు కొందరు ఆరోపించగా, బిల్లును జాప్యంచేస్తున్నట్లు ఈ సభలో విమర్శిస్తున్నారన్నారు.

పార్టీ ఫిరాయించినవారు ఈ బిల్లుప్రకారం సభ్యత్వం కోల్పోతారనీ, ప్రభుత్వమే ఈ బిల్లును ప్రతిపాదించినదనీ, పార్లమెంటరీ విధానం నుంచి ఫిరాయింపుల దురాచారాన్ని అరికట్టడంలో ప్రభుత్వ కృత నిశ్చయం వెల్లడి అవుతున్నదనీ చెప్పారు.

సంచాయతీ సిబ్బంది సంఘాల అభ్యర్థన

హైదరాబాద్, డిశంబరు 17 : ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సంఘం, ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీ మినిస్టీరియల్ సిబ్బంది సంఘం కార్యవర్గాలు నిన్న ఇక్కడ సమావేశై ప్రభుత్వోద్యోగులకు ఇచ్చే కరువుభత్యం సౌకర్యాలు 1971 అక్టోబరు 1 నుంచి 1972 ఆగస్టు 1 వరకు గ్రామ పంచాయితీ సిబ్బందికి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగులకు జరిగే సవరణలు తమకు కూడా వర్తింప చేయాలని కూడా కోరారు.

—:o:—

గాంధిరాజు మృతి

కాకినాడ, డిసెంబరు 17: గాంధిరాజు అనబడే (శ్రీ కొండా వెంకట్రాజు (కృష్ణంరాజు కార్పొరేషన్) హృద్రోగం వల్ల నిన్న ఇక్కడ మరణించారు. శుక్రవారం నాటికి 54 సంవత్సరాలు. ఆయన స్వాతంత్ర్య యోధుడు. ఈయనకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. (స్వ.వి.)

హుబ్లీలో తిరిగి కర్ఫ్యూ : బెంగుళూరులో అరెస్టులు

బెంగుళూరు, డిశంబరు 17 : హుబ్లీ పట్టణంలో వరుసగా మూడవ రోజుగా నిన్న రాత్రి కూడా కర్ఫ్యూ విధించారు. ముందు జాగ్రత్త చర్యగా ఈ విధింపు జరిగింది. కర్ఫ్యూ నిన్న సాయంకాలం నుంచి నేటి ఉదయం వరకు అమలులో ఉంటుంది. కర్ణాటకలో నిన్న పరిస్థితి మొత్తంమీద ప్రశాంతంగానే ఉన్నట్లు వార్తలు అందాయి. మొన్న రాత్రి, ఆ మొన్న రాత్రి కర్ఫ్యూ అమలులో ఉన్న ధార్వాడ్ పట్టణంలో మాత్రం నిన్న కర్ఫ్యూ విధించబడలేదు.

బెంగుళూరు నగరం శివార్లలో రహదారులలో అడ్డంకులు పెట్టినందుకు కన్నడవలవారి పార్టీకి చెందిన 38 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

నిషేధాజ్ఞలను ధిక్కరించి ఆకాశవాణి కేంద్రంనుంచి ముందు ధరణ జరిపిన అన్నా డి. ఎం. కె. నాయకుడు శ్రీ సంపంగిరామయ్య సహా 32 మంది అపార్టీ కార్యకర్తలను పోలీసులు నిన్న నిర్బంధించారు. మహారాష్ట్రంలో కన్నడిగులపై అమానుష కృత్యాలు జరిగాయని ఆరోపిస్తూ అందుకు నిరసనగా శ్రీరామయ్య ప్రభృతులు ధరణ జరిపారు.

అంతకు పూర్వం వారు మహారాష్ట్ర వ్యతిరేక నినాదాలుచేస్తూ వూరేగింపుగావచ్చారు. అవాంఛనీయ సంఘటనలు మాత్రం సంభవించలేదు.

బెంగుళూరు బంద్

మహారాష్ట్రలో కన్నడిగులపై అత్యాచారాలకు నిరసనగా డిశంబరు 22న బెంగుళూరు బంద్ జరపాలని కన్నడ చలువారిగరు నిన్న పిలుపు యిచ్చింది.

యాత్రికులకు రక్షణ

బెల్గాం జిల్లాలోని సౌందత్తి వద్ద ఎల్లమ్మ దేవతను సందర్శించడానికి కొల్హాపూర్ నుంచి వచ్చిన 65 మంది మహిళలకు పోలీసులు రక్షణ యిచ్చి నిన్న సరిహద్దును దాటించారు. కొల్హాపూర్ డి. ఐ. జి. అభ్యర్థనపై కర్ణాటక పోలీసులు ఈ యాత్రికులను సురక్షితంగా కర్ణాటక రాష్ట్రం నుంచి పంపించడం జరిగిందని బెల్గాం డి. ఐ. జి. చెప్పారు.

సాంగ్లి వద్ద కన్నడిగుల గృహాలు దగ్ధం

సాంగ్లీ, డిశంబరు 17 : ఇక్కడకు అరు కిలోమీటర్ల దూరంలోని అంకాలీ గ్రామం వద్ద కన్నడిగులకు చెందిన 25 గృహాలను ఆందోళనకారులు తగులబెట్టడంలో 200 మంది కన్నడిగులు నిర్వాశ్రయులైనారు. పోలీసులు ఈ సందర్భముగా 14 మందిని అరెస్టు చేశారు.

హిందీ, మరాఠి సినిమాల ప్రదర్శన నిషేధానికి విజ్ఞప్తి

బెంగుళూరు, డిశంబరు 17 : బొంబాయిలో నిర్మించబడిన హిందీ చలనచిత్రాలను నేటి నుంచి ప్రదర్శించవలదని కర్ణాటకలోని సినిమా థియేటర్లవారికి కర్ణాటక పక్షం నిన్న విజ్ఞప్తి చేసింది. హిందీ, మరాఠీ చిత్రాల ప్రదర్శనను బహిష్కరించాలని షిమోగాలోని విద్యార్థులు కూడా నిన్న విజ్ఞప్తి చేశారు.

బెంగుళూరులో అరెస్టులు

బెంగుళూరు, డిశంబరు 17 : ఇక్కడి రైల్వే స్టేషన్ వద్ద పికెటింగ్ జరిపిన 50 మంది ప్రదర్శకులను పోలీసులు నిన్న సాయంకాలం అరెస్ట్ చేశారు. శ్రీ పటేల్ నాగరాజ నాయకత్వాన కన్నడ చలువాలిగరు కార్యకర్తలు ఈ పికెటింగ్‌లో పాల్గొన్నారు.

పికెటింగ్ మూలంగా, మిరాజ్ వెళ్లే కర్ణాటక ఎక్స్‌ప్రెస్ గంట ఆలస్యంగా బయలుదేరింది. నిషేధాజ్ఞలను ధిక్కరించే పూరేగింపు జరపడానికి ప్రయత్నించిన మరో 30 మంది చలువాలిగరు కార్యకర్తలను మైసూరు బ్యాంకు కూడలిలో పోలీసులు అరెస్ట్ చేశారు.

కిర్లోస్కర్‌వాడి స్టేషన్‌పై దాడి

హుబ్లీ, డిశంబరు 17 : మిరాజుకు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న కిర్లోస్కర్‌వాడీ రైల్వేస్టేషన్‌పై మూకలు నిన్న దాడి చేశాయని ఇక్కడకు వార్త అందింది. స్టేషన్‌కు ఎంత నష్టం వాటిల్లిందీ తెలియలేదు. పూనా, బొంబాయిలనుంచి రైళ్లను కలాడ్ అవల నిలిపివేశారు.

హుబ్లీలో నిన్న కొందరు దుండగులు ఆశోక్‌నగర్‌లోని ఒక ఇంటికి నిప్పుపెట్టారు. ఎక్కువ నష్టం జరుగక ముందే పోలీసులు మంటలను ఆర్పివేశారు.

దినఫలం

18 12-1973 మంగళవారం
శక సం. 1895 మార్గశిర మాసం 27

మేషం:— ఇతరుల నిమిత్తం మీరు శ్రమపొందవలసి వస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు ఏర్పడతాయి. దైవ కార్యాలు నెరవేరతాయి.

వృషభం:— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

మిథునం:— మీ కార్యక్రమాల్లో అడ్డూ వుడి అధికంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

కర్కాటకం:— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. ప్రధానాంగ ద్వారా కార్యసాధన చేయగలరు. సంతోషకరమైన సమాచారం అందుతుంది.

సింహం:— మీకు మున్ముందు ఉపయోగించగల పరిచయాలు ఏర్పడతాయి. సూక్ష్మ విషయాలను తెలుసుకుంటారు. ప్రయాణాలు ఫలిస్తాయి.

కన్య:— వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. బంధుమిత్రులను కలుసుకుంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

తుల:— మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ఉద్యోగంలో చికాకులు ఏర్పడతాయి. ఆరోగ్యం బాగుండదు. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

వృశ్చికం:— ముఖ్యమైన పనులు ఈ దినం పూర్తిచేయడం మంచిది. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి.

ధనుస్సు:— వ్యాపారంలో ప్రయోజనం గల వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

మకరం:— రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వృత్తి వ్యాపారాలు బాగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. మిత్రులకు సహాయం చేస్తారు.

కుంభం:— ఈ దినం మీ కార్యక్రమాలలో చికాకులు ఏర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. అనవసరమైన వ్యయం చేస్తారు.

మీనం:— మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి.

—మహేష్

ఎన్. జి. ఓ. లకు డి. ఎ. నగదు భత్యం పెంచాలి : ముఖ్యమంత్రికి ఐ. బి. ప్రభృతుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 17 : రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కరువుభత్యాన్ని, సిటీ అలవెన్సును పెంచాలని ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘం ప్రతినిధులు మొన్న ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును కలుసుకుని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీ ఐ. బి. రామకృష్ణారావు నాయకత్వాన గల ఈ ప్రతినిధివర్గంలో సంయుక్త అధ్యక్షుడు శ్రీ డి. వెలుగొండయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ యు. వి. ఎస్. శాస్త్రి, కోశాధికారి శ్రీ సుగుణ భూషణరావు, కార్యదర్శి శ్రీ వై. ఎస్. ఎస్. మూర్తి ఉన్నారు.

మూల వేతనంతో డి. ఏ. ను కలిపే స్కేళ్ల విధానం రూపొందించడం అవసరమనీ, ఈ విధానాన్ని భారతప్రభుత్వం అనుసరిస్తున్నదని వీరు చెప్పారు.

1972—73లో జరిగిన 109 సమ్మె రోజులను సెలవు క్రింద పరిగణించాలని, సమ్మె తరువాత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

బర్తరఫ్ చేయబడిన శ్రీ ఐ. బి. రామకృష్ణారావును తిరిగి ఉద్యోగంలో నియమించాలని, ఉద్యోగులు విషాదకరమైన గతాన్ని మరచిపోయి, ప్రభుత్వంలో సామరస్య సంబంధాలు గల నూతన దశ కోసం ఎదురు చూడడానికి ఈ చర్య నాంది కాగలదని ఉద్యోగి నాయకులు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

యూ. నెల 24వ తేదీన మంత్రివర్గం జరిపే సమావేశంలో ఆర్థిక సమస్యలన్నీ చర్చకు రాగలవనీ, ఇక మిగతా సమస్యలను తాను సానుభూతితో పరిశీలించగలనని, ప్రభుత్వానికి, ప్రభుత్వోద్యోగులకు మధ్య సంఘర్షణ ఉండరాదని, తాను ఎల్లప్పుడూ భావిస్తుంటానని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

పటమటవద్ద ఇద్దరు స్త్రీల మానభంగం : ఆర్గురి అరెస్టు

విజయవాడ, డిశంబరు 17 : తాడిగడప గ్రామానికి చెందిన ఇద్దరు స్త్రీలు, కొందరు మగవారు నిన్నన్న రాత్రి పటమటలో రెండవ ఆట సినిమా చూసి గూడు ర

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానముపై తెలుగులో సమర్థవంతమైన పోస్టల్ ట్యూషన్ యివ్వబడును. ప్రాస్పెక్టస్ కొరకు వ్రాయండి.

Indian Institute of Homoeopaths
Kumbakonam - T - 612001.

పబ్లిక్ నోటీసు

ఏ. వి. ఫిలిం మద్రాస్ వారిచే, తయారు చేయబడిన జమీన్ ఆస్మాన్ Zamin Aasman అనే హిందీ కలర్ పిక్చర్ ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతములో (నైజాం లేకుండా) అయిదు యేండ్ల కాలము డిస్ట్రిబ్యూషన్ హక్కులు కొనుగోలు చేయుటకై అర్హులు కోరబడుచున్నవి. ఈ ఆఫరు యీ క్రింది సంతకముదారునికి తేది 31—12—1973 నాడు, లేక అంతకుముందుగా చేరునట్లు పంపవలెను.

టి. రామకృష్ణ,
అఫీషియల్ అసైనీ, హైకోర్టు, మద్రాసు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునందు వివిధ ప్రాంతములలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి గల వివిధ గిడ్డంగుల నుండి జనవార్ (జొన్నలు) ఖరీదు చేయుటకు తేది 27—12—1973 సా 3 గంటల వరకు, కమిషనర్, సివిల్ సప్లయిస్, ఏ. పి. హైదరాబాద్ వారిచేత సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండరు ఫారములను పొందగోరు వారు వానిని డిప్యూటీ డైరెక్టర్—I, సివిల్ సప్లయిస్ వారి నుండి పని దినములలో యేనాడైననూ ఉదయం 11 గంటల నుండి సా. 5 గంటల వరకు పెట్టు ఒకటికి రు. 3 వంతున చెల్లించి పొందవచ్చును. డిప్యూటీ డైరెక్టర్ సివిల్ సప్లయిస్, హైదరాబాద్ వారి నుండి అనుమతి ఉత్తరము పొంది, రాష్ట్రములోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గిడ్డంగు లందు యీ కన్‌సైన్‌మెంటు తనిఖీ చేసికొనవచ్చును.

కమిషనర్,
సివిల్ సప్లయిస్ ఆంధ్రప్రదేశ్,
హైదరాబాద్.

టి. టి. డి. కో ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్, తిరుపతి.

వేలం నోటీసు

ఈ క్రింది సంతకముదారునిచే తిరుపతి, టి. టి. డి. కో ఆపరేటివ్ స్టోర్సు లిమిటెడ్, అవరణమునందు ఖాళీ టిన్నులు, అన్ని పరిమాణములో గల గోనెలు, జీల్‌వుడ్ పేనులు, మరియు అనేక యితర విల్లం అయిటములు తేది 26—12—1973 నాడు ఉదయం 10—30 గంటలకు బహిరంగ వేలములో విక్రయింపబడును. ఈ వేలమునకు సంబంధించిన షరతులు మరియు నిబంధనలు యథాప్రకారముగా వుండగలవు ఈ "వేలము షరతుల కాపీ" కావలసినవారు పని వేళలలో స్వయంగా స్టోర్సు ఆఫీసునుండి పొందవచ్చును. ఎర్నెస్టు డిపాజిటు మొత్తము రు. 1000.

వేలమునకు పెట్టబడు ఖాళీ అయిటముల సుమారు పరిమాణము.

1. మంచి స్థితిలోనున్న ఖాళీటిన్నుల	3000
2. కోతగల ఖాళీ టిన్నులు	1500
3. ఖాళీ పంచదార గోనెలు	1000
4. మంచి స్థితిలోనున్న మరియు చినిగిపోయిన ఖాళీ గోనెలు	5000

శ్రీకరి,
టి. టి. డి. కో ఆప్, స్టోర్సులు, తిరుపతి.

అక్కిమెత మే మహాబలము

ఏకీభావముతో సంక్షోభించి అంగీకరించిన అది అక్కడే, అప్పుడే సాధ్యమేనను తలంపు! మనము కెప్పుడైన తట్టిందా? ఉచిత వ్రతులకు పి. బి. 1588 సికింద్రాబాదు—500003.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సురెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (1956 లైఫ్ ఇన్సురెన్సు కార్పొరేషన్ చట్టం ప్రకారం స్థాపించబడినది మద్రాసు డివిజనల్ ఆఫీసు ఐ. హెచ్. ఒ. యూనిట్. ది మద్రాస్ డివిజనల్ ఎల్.ఐ.సి. ఆఫ్ ఇండియా ఆఫీసునకే కె.రామకృష్ణారెడ్డి జీవితంపై జారీచేసిన 11223909 నెంబరు పాలసీ పోయినదని నోటీసు వచ్చినందున, ఈ నోటీసు ప్రకటించబడిన లగాయతు ఒక నెలలోగా ఎట్టి ఆక్షేపణలు రానిచో, డూప్లికేటు పాలసీ జారీచేయబడును.

ఎస్. ఆర్. మనమణియం, సీనియర్ డివిజనల్ మేనేజరు. మద్రాసు. తేది 15.12.73,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీశాఖ, స్టేట్ ట్రేడింగ్ సర్కిల్ హైదరాబాద్. ఆం. ప్ర.

టెండరు నోటీసు

నం. 4 73 తేది 3 12—73

ఈ క్రింద నివ్వబడిన వివిధ రకములైన పేపరు సప్లయి చేయుటకుగాను, పేపరు స్టాకిస్టుల నుండి సీల్డు టెండరులను కోరబడుతున్నది.

(1) తెల్ల కాగితము

సైజు: 45.5సెం.మీ × 58.5 సెం. మీ. (18" × 23") 500 కాపులుగల రీము 7.5కిలో బరువు గలది. 1200 రీము

(2) లంకెవో పేపరు

సైజు: 45.5సెం.మీ × 58.5 సెం. మీ. (18" × 23") 500 కాపులుగల రీము 7.5 కిలో బరువు గలది.

ఆకుపచ్చ రంగు	....	800 రీములు
పసుపు	....	750 "
బ్లూ	....	250 "
పింక్	....	200 "

(3) ఆఫీసు లేయిడ్ పేపరు

సైజు: 91.0సెం.మీ × 58.5 సెం. మీ. 36" × 23") 480 కాపులు గల రీము 22.4 కిలో బరువు గలది. 25 రీములు

(4) యం. ఆర్. రిలీడ్ పేపరు

సైజు: 91.0 సెం. మీ × 117.0సెం.మీ.(36" × 46") 480 కాపులు గల రీము 45 కిలో బరువు గలది. 25 రీములు

ఈ టెండరుకు సంబంధించిన తేది 19—12—73 నాగని అంతకు ముందు గాని ఆఫీసు పనివేళ కాలమునందు కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, స్టేట్ ట్రేడింగ్ సర్కిల్ కార్యాలయము నుండి పొందవచ్చును.

సీలు టెండరులు కంసర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, స్టేట్ ట్రేడింగ్ సర్కిల్ హైదరాబాద్ కార్యాలయము నందు 20.12.73 రోజు పగలు 3 గం.ల వరకు తీసికొనబడును. మరియు అదేరోజున 4.00గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షమున విప్పబడును.

శ. వేణుగోపాలరావు
కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్,
స్టేట్ ట్రేడింగ్ సర్కిల్,
హైదరాబాద్, ఆంధ్ర.

ప్రకటన

శ్రీ డి. సి. రెడ్డి, డి. సి. రెడ్డి అండ్ కంపెనీ, మెలియపట్టు, శ్రీకాకుళం జిల్లా మాకు ఇప్పుడు ప్రతినిధి కాదు. మా తరపున ఆయన ఏ లావాదేవీ జరిపినా మమ్ము బద్ధులను చెయ్యదు.

ఇంటర్నేషనల్ టాకీ ఎక్విప్‌మెంటు కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి

ప్రకటన

అట్టల మిల్లులు, చిన్న పేపరు మిల్లులు మిషనరీ కావలసినవారు ఈ విషయంలో సంప్రదింపులకు ఈ క్రింది వారిని సంప్రదించండి. గౌతమీ స్ట్రాబోర్డు ఇండస్ట్రీస్, ధార్వాడవారి వీధి, రాజమండ్రి—2. ఫోన్ : 2038

ప్రకటన

"పరక్కాయలు, తెల్లనువ్వులు పెద్దమొత్తములలో కావలసియున్నది. సప్లయిదారులు "For మద్రాసు" టన్ను ఖరీదు వ్రాయండి.

వివరములకు
మాచి రామభద్రన్, 60, తంబుచెట్టివీధి, మద్రాసు—1.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మచిలీపట్నం డివిజనల్ ఆఫీసు.

శ్రీ కల్లూరి నాగేశ్వరరావుగారి జీవితముపై ఈ డివిజన్ ఆఫీసు జారీ చేసిన నెం. 36506744 రు పాలసీ పోయినట్లు నోటీసు వచ్చినందున ఈ రోజు నుండి 1 నెల లోపుగా మాకు ఎట్టి ఆక్షేపణలు రానిచో డూప్లికేటు పాలసీ జారీచేయగలము.

(సం.) ఎస్. టి. రాజు,
సీనియర్ డివిజనల్ మేనేజర్
మచిలీపట్నం, తేది 17—12—73

ఆంధ్రా యూనివర్శిటి

వాల్తేరు. 9 12 73
No A-IV 6-91543 73-74

టెండరు నోటీసు

ఆంధ్రా యూనివర్శిటి, వాల్తేరు నందలి ప్రైమరీ స్కూలుకు టేకువుడ్ ఫర్నిచర్ సరఫరా చేయుటకు రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు వారిచే సీలువేసిన టెండర్లు 10 జనవరి 1974 తేది సా. 4 గంటల వరకూ కోరబడుచున్నవి. షెడ్యూల్లు మరియు స్పెసిఫికేషన్లను రు. 4—00 లు వాటి ఖరీదుకు చెల్లించి, దరకాస్తు పెట్టుకొని రిజిస్ట్రార్ వారి నుండి పొందవచ్చును.

వి. ఎ. నరసింగరావు
అసిస్టెంటు కంట్రోలర్ ఆఫ్ ఫైనాన్స్

ఆంధ్ర పచిత వారపత్రిక చదవండి!

విశ్రాంతి పొందండి!
చార్మినార్ త్రాగండి.

45* పైసలకు 10

వి ఎస్ టి తయారీ

CMVS-91-155

* సిఫారసు చేయబడిన అధికతమ రిటైల్ ధర (స్థానిక పన్నులు అదనం)

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 లో

భాస్వరామ్లము ఎందుచేత హెచ్చు పాళ్లలో వుందో తెలుసా?

మీరు పండించే వరి, వేరుశెనగ, పప్పుదినుసులు మరియు యితర పైరులు ఆరోగ్యవంతంగా పెరిగి అధిక దిగుబడినిచ్చేందుకు!

వేరుశెనగ, పప్పు దినుసులు, కూరగాయల పైరులు భాస్వరామ్లమును ఎక్కువ మోతాదులలో తీసుకుంటాయి. శ్రేష్టమైన గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 భాస్వరామ్లమును హెచ్చు పాళ్లలో కలిగివుంది. ఇందులోని భాస్వరామ్లము అంతా నీటిలో కరుగుతుంది. కనుక మీరు పండించే ఈ పైర్లు ఎక్కువగా కావలసిన భాస్వరామ్లమును సులభంగా గ్రహిస్తాయి. మరి, వరి తదితర పైర్లకు గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 దమ్ములోగాని ఆఖరి దుక్కిలోగాని వాడుటకు శ్రేష్టమైన ఎరువు.

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 భాస్వరామ్లమును ఎక్కువ పాళ్లలో కలిగి వుండటం చేత, భాస్వరామ్లము లోపించిన నేలలలో లేక నత్రజని ఎక్కువ పాళ్లలో వున్న ప్రాంతాల్లో, వరి పైరుకు దమ్ములో వాడేందుకు చాల అనువైనది.

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14లో పొటాషియం కూడ ఉంది.





మామూలు రసాయన ఎరువులు వాడితే ఏమి జరుగుతుందో చూడండి: నీటిలోని నత్రజనిలో కొంత భాగం మురుగు నీటిలో కొట్టుకొని పోయి వృథా అవుతుంది. భాస్వరామ్లము, నీటిలో కరిగే స్వభావము తక్కువై, పైరుకు తగినంత లభించదు. కనుక మీ పైర్లకు పూర్తి పోషణ అందక దిగుబడులు తగ్గుతాయి.

గ్రోమోర్ ఎరువులు వేసినపుడు ఫలితం చూడండి: గ్రోమోర్‌లోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి, భూమిలో నిల్వయుండి, పైరు పెరుగుతున్నంత కాలం లభిస్తుంది. భాస్వరామ్లము పూర్తిగా నీటిలో కరుగుతుంది. కాబట్టి పైరుకు కావలసిన విధంగా సకాలంలో లభిస్తుంది. దీనివలన పైరుకు పూర్తి పోషణ కల్గుతుంది.



చేనుకు చేవ, రైతుకు రొక్కం—
గ్రోమోర్

వ్యవసాయ విషయములలో ఉచిత సలహాలకు, మట్టి పరీక్ష వివరాలకు యీ క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకోండి:

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్,
సికింద్రాబాద్-500 003

coromandel gromor

AIYARS-CF. 428 TL

పదునైదవ స్టాండర్డ్సు సమావేశము

కోయంబతూరు

1973 డిసెంబరు 17—22

కోయంబతూరునందు 1973 డిసెంబరు 17 నుండి 22 వరకు జరుగుచున్న పదునైదవ ఇండియన్ స్టాండర్డ్సు సమావేశమునందు దేశమునందలి నలుమూలనుండి దాదాపు 600 సైంటిస్టులు, టెక్నాలాజిస్టులు, ఇండస్ట్రియలిస్టులు, కన్‌స్యూమర్సు, పాలిసి—నిర్మాతలు—కలుసుకొనుచున్నారు. ఈ సమావేశమునందు వీరు భారత పారిశ్రామిక మరియు ఆర్థిక అభివృద్ధికి స్టాండర్డైజేషన్ యొక్క ప్రముఖ భూమిక మరియు క్వాలిటీ కంట్రోల్ విషయమై చర్చించెదరు. స్టాండర్డైజేషన్ నిర్ణీతప్రకారము పారిశ్రామికాభివృద్ధి చేయుటలో సహాయపడును. జాతీయ వనరులను అధికంగా వినియోగించుకొనుట ద్వారా, ఉత్పత్తి నాణ్యత పెంచుటద్వారా, అధిక ఉత్పత్తిద్వారా, ఉత్పత్తి ఖర్చులు తగ్గగలదు. ఇండియన్ స్టాండర్డ్సు, పరిశ్రమకు, వ్యాపార మరియు వాణిజ్యముల మార్గదర్శకత్వము యేర్పరుచును. ISI (ఐఎస్ఐ) మార్కుగల సర్టిఫికేట్టు వినిమయదారునికి తగిన రక్షణ కలిగించును.

స్టాండర్డైజేషన్ మరియు క్వాలిటీ కంట్రోల్
—పారిశ్రామిక ప్రగతికి మూలాధారములు

INDIAN STANDARDS INSTITUTION
New Delhi □ Ahmedabad □ Bangalore □ Calcutta
Chandigarh □ Hyderabad □ Kanpur □ Madras □ Patna



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు, ఏలూరు

ప్రకటన

ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఉద్యోగములకు "కార్యదర్శి, జిల్లాపరిషత్తు, పశ్చిమగోదావరి, ఏలూరు" చిరునామాకు 26—12—73 తేదీలోపుగా తపాలా ద్వారా రిజిష్టరు టపాలో అందునట్లుగా దరఖాస్తులు అరటాపు పైజా తెల్లకాగితముపైన ఈ క్రింద తెలుపబడిన వివరములతో పంపవలెను.

..... ఉద్యోగము కొరకు దరఖాస్తు.

1. దరఖాస్తుదారుని పూర్తి పేరు.
2. తండ్రి లేక సంరక్షకుని పూర్తి పేరు దరఖాస్తుదారు వివాహితయైన స్త్రీ అయినచో భర్త పూర్తి పేరు
3. ప్రస్తుత చిరునామా.
4. శాశ్వత చిరునామా.
5. పుట్టిన స్థలము, తాలూకా, జిల్లా
6. పుట్టిన తేదీ (ధృవపత్రము నకలుతో)
7. విద్యా మరియు సాంకేతిక అర్హతలు
   (ఎ) సాధారణ విద్యార్హతలు.
   (బి) వృత్తి లేక సాంకేతిక విద్యార్హతలు. (ధృవపత్రముల నకళ్లతో)
8. షెడ్యూలు కులములు లేక తెగలు లేక వెనుకబడిన తరగతులలో వేదైన ఒక దానికి చెందియున్నచో ఆ కులము లేక తెగ లేక వెనుకబడిన తరగతి యొక్క వివరములు (ధృవపత్రముతో.)
9. ఇది వరకు ఏదైన ఉద్యోగములో నున్న యెడల దాని వివరములు.
10. రుసుము చెల్లింపు బాపతు చెలానా వగైరా వివరములు.
11. అభ్యర్థి సంతకము.

2. దరఖాస్తుదారులు రూ. 5— (అయిదు రూపాయలు) రుసుమును తమదరఖాస్తుతో చెల్లింపవలెను. అభ్యర్థులు తమ రుసుమును పశ్చిమ గోదావరి జిల్లాలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలోగాని, ప్రభుత్వ ఖజానాలోగాని "పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్తు, జనరల్ ఫండు" ఖాతాకు జమకట్టి అసలు చాలానాను దరఖాస్తుతో జతపరిచి పంపవలెను. లేదా ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను పశ్చిమగోదావరిజిల్లాపరిషత్తు కార్యదర్శి వారికి ఏలూరులోని హెడ్‌పోస్టాఫీసులో చెల్లించు విధముగా పంపవలెను.

3. షెడ్యూలు కులములు లేక తెగలకు చెందిన దరఖాస్తుదారులు రుసుము చెల్లించ నవసరములేదు. అట్టి దరఖాస్తుదారులు తమ కులము లేక తెగను తెలియపరచు ధృవపత్రము సదరు తాలూకా తహసీల్దారుగారు లేక డివ్యూటీ తహసీల్దారుగారివద్ద నుండి పొందబడినదై దరఖాస్తుకు జతపరుపవలెను.

4. వెనుకబడిన వర్గమునకు చెందిన అభ్యర్థులు తమ దరఖాస్తులతోబాటు ఈ క్రింది నమూనాలో ఒకధృవపత్రమును ఒక గెజిటెడ్ అధికారి లేక ఎం.ఎల్.ఎ. లేక యం. ఎల్.సి. లేక ఎం. పి. నుండి పొంది జతపరచవలెను.

COMMUNITY CERTIFICATE

This is to certify that Sri/ mt./Kumari..... Son/Wife/Daughter of ri.....residing t.....belongs to..... No.....in Group.....which is included in the list of other backward classes specified in G O Ms No 1793 Education D 23—9—70 as amended by Government from tim to time and in the Commissi n's instructions etc for candidates.

Date: Sig ature :
Place : Designation :
Office Seal :

5. వివిధ పోస్టులకు 1970 సం.లో జరిగిన రిక్రూట్‌మెంటు రద్దయిన కారణంచే అప్పట్లో దరఖాస్తులు చేసిన అభ్యర్థులు తిరిగి దరఖాస్తు చేసుకొనవలెను. అట్టివారు తిరిగి ప్రవేశ రుసుము చెల్లించనవుసరములేదు. వారు అప్పట్లో తమ ఇంటర్వ్యూకార్డు నంబరు దరఖాస్తులో ఉదహరించవలెను.

6. ప్రస్తుతం ఈ జిల్లా పంచాయితీ రాజ్యసంస్థలలో నాన్—డి. యస్. పి. కాండిడేట్లుగా పనిచేయుచున్న ప్రతివారు వారి దరఖాస్తులు పంపవలెను. అట్లు దరఖాస్తు చేయని వారు ఉద్యోగము నుండి తొలగింపబడుదురు. అట్టివారు తమ దరఖాస్తుతో వారి సర్వీసు పర్టిక్యులర్స్ తెలుపు పత్రమును ఆ సంబంధించిన బి. డి. వో. గారి నుండిగాని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల నుండిగాని తీసుకొని దరఖాస్తుకు జతపరచవలెను.

7. సెలక్షను తేదీనుండి ఒక సంవత్సరము కాలము మాత్రమే సెలక్షను లిస్టు అమలులో నుండును. ఆలోపుగా ఉద్యోగము లభించినవారి పేర్లు సెలక్షను లిస్టునుండి నోటీసులేకుండా తొలగింపబడును.

8. ఒకే అభ్యర్థి తమ అర్హతల ననుసరించి ఏ పోస్టుకైనను లేక అట్టి అర్హతలను బట్టి అన్ని పోస్టులకు దరఖాస్తు చేయవచ్చును. ఒకపోస్టుకు పెట్టిన దరఖాస్తు మరియొకపోస్టునకు అంగీకరింపబడదు. రుసుము ప్రతి దరఖాస్తుకు చేరుగా చెల్లించవలెను. ప్రతి దరఖాస్తు వేర్వేరు కవరులలో ఫలానా ఉద్యోగమునకు దరఖాస్తు అని కవరుపైన వివరముగా వ్రాసి పంపవలెను.

9. పై నిబంధనలకు ఎటువంటి సడలింపులు ఉండవు. అసంపూర్తి దరఖాస్తులు, రుసుము చెల్లించని దరఖాస్తులు, సకాలంలో చేరని దరఖాస్తులు అంగీకరింపబడవు.

10. అభ్యర్థులు ఇంటర్వ్యూకు పిలిచిన తేదీకి వారి స్వంత ఖర్చులపై హాజరుకావలసి యుండును.

షెడ్యూలు

వ. నెం.	ఉద్యోగము పేరు	ఖాళీల సంఖ్య	వయసు పరిమితి నాటికి	అర్హతలు
1	2	3	4	5
1.	లోయరు డివిజను గుమాస్తాలు.	53	18 సం.పైన 30సం.లోపు	యస్. యస్. యల్.సి లేక దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై యుండవలెను
2.	క్లరికల్ అసిస్టెంటర్లు	11	డిటో	మూడవఫారము లేక 8 వ స్టాండరు పరీక్షలో ఉత్తీర్ణులై యుండ వలయును.
3.	జీపు డ్రయివర్లు	4	డిటో	హెవీవెహికల్ డ్రయివింగ్ లైసెన్సు మరియు రెండు సంవత్సరముల అనుభవము కలిగియుండవలయును.
4.	టైపిస్టులు	6	డిటో	యస్.యస్.యల్.సి.లేక దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై మరియు టైపు రైటింగ్‌హయ్యరు గ్రేడు పాస్‌అయి వుండవలయును.
5.	స్టెనో టైపిస్టులు	4	డిటో	యస్.యస్. యల్.సి. లేక దానితోసమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై టైపురైటింగ్ మరియు షార్టుహాండ్ హయ్యర్‌పరీక్షలో ఉత్తీర్ణులై వుండవలయును.
6.	'ఏ' క్లాస్ మెడికల్ ప్రాక్టీషనర్స్	4	డిటో	యం.బి.బి.యస్., యల్.ఎ.యం. (మద్రాస్) బి.సి.ఎ.యం. (మద్రాస్) బి.సి.ఎ.యం. (ఎ.పి.) జి.సి.ఎ.యం. మరియు జి.ఎ.యం.యస్ పోస్టు గ్రాడ్యుయేట్ ఇన్ ఆయుర్వేదిక్, డిప్లమో ఆన్ జాబ్‌నగర్ మరియు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పొందియుండ వలయును.
7.	కాంపౌండర్లు	4	డిటో	యస్.యస్.యల్.సి. లేక దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై వుండి ఆయుర్వేదిక్ లేక అల్లోపతిక్ కాంపౌండర్ హయ్యర్ డిప్లమో పొంది వుండవలయును.
8.	'ఏ' క్లాస్ రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనరు (రు. 120 సబ్సిడీ మాత్రమే)	40	18 సం.పైన 58 సం.లోపు	యల్.ఎ.యం.(మద్రాస్) బి.సి.ఎ.యం.(మద్రాస్) బి.సి.ఎ.యం. (ఎ.పి.) బి.సి.ఎ.యం. మరియు బి. ఎ. యం. ఎస్. పోస్టు గ్రాడ్యుయేట్ ఇన్ ఆయుర్వేదిక్ డిప్లమో, జాబ్ నగర్ & రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందివుండ వలయును.
9.	'బి' క్లాస్ మెడికల్ ప్రాక్టీషనర్స్ నంకు రూ. 120 మాత్రమే చెల్లింపబడును.		18 సం.పైన 30 సం.లోపు	రిజస్టరుయిజేయబడినసంస్థలలో ట్రయినింగ్ పొంది యుండవలయును. మరియు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కూడాపొందివుండవలయును.

1. షెడ్యూలు కులములు, తరగతులు, వెనుకబడిన వర్గములు వారి వయోపరిమితి 35 సంవత్సరములు, శారీరకముగా దుర్బలత్వము గల వ్యక్తులకు 40 సంవత్సరముల వరకు సడలింపబడును.
2. 5 వ కాలమున చూపబడిన విద్యార్హతలే కాక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిచే ఆమోదింపబడిన విద్యార్హతలు కలవారు కూడా 1 నుండి 9 వరకు గల ఉద్యోగములకు అర్హులు పెట్టుకొనవచ్చును.
3. జీతభత్యములు ప్రభుత్వము జి. ఓ. ల ననుసరించి యివ్వబడును.

(సం.) కళా వెంకటావు,
కార్యదర్శి.
పశ్చిమ గోదావరి జిల్లాపరిషత్తు, ఏలూరు.

1932—73

పరమ పూజ్యురాలైన మా మాతృశ్రీ గంధి సత్యవతి (శ్రీ జి. కామరాజు సరీమణి) గారు 8—12—1973 తేదీ శనివారం రాత్రి పరమపదించినారు. 19—12—73 వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు మా స్వగృహమున శ్రద్ధాంజలులు అర్పింపబడును. ఇట్లు,

జి. కె. మంగరాజు, జి. విశ్వనాథం
జి. బాలకృష్ణ, కుమారి శారద
పూర్ణా హౌస్, విజయవాడ 2
తేది 17—12—1973

మా క్యుములేటివ్-కమ్-సిక్‌నెస్ బెనిఫిట్ డిపాజిటు స్కీమును తెలుసుకొనండి !

సిండికేటు బ్యాంకులో క్యుములేటివ్ కమ్ సిక్‌నెస్ బెనిఫిట్ డిపాజిటు పథకంలో మీరు చేరి వుంటే అది మీ యిబ్బందులను వెంటనే ఆదుకొంటుంది. నెలకు కేవలం రు. 10 (లేక 10 తో హెచ్చింపబడే సంఖ్య) పొదుపు చేస్తే ఆ మొత్తం ఎలా పెరుగుతుందో పరిశీలించండి. వైద్యం కోసం మీకు అత్యవసరంగా డబ్బు కావలసివస్తే మీ ఖాతాలో వున్న మొత్తమునకు రెండింతల మొత్తమును రుణంగా తీసుకొని, మీవైద్యమునకయ్యే బిల్లులకును, మీకుటుంబ ఖర్చులకు కూడ వాడుకోవచ్చును.

మీ భద్రత కొరకు సిండికేట్ బ్యాంకు వద్ద పొదుపు చేయండి.

"ప్రతి బ్యాంకు వ్యవహారినికి ప్రతియొక్కరి బ్యాంకు."

సిండికేటు బ్యాంక్

హెడ్ ఆఫీసు : మనిపాల్ (కర్ణాటక రాష్ట్రం)
కె. కె. పాయ్ మేనేజింగ్ డైరెక్టర్.

ఉచితం



నరుకు ఉన్నంత వరకే ఈ అవకాశం

ప్రతి 20 గ్రా.ల రబెక్స్ జార్‌తో ఒక ఆకర్షణీయమైన బాల్ పెన్‌ను పొందండి.



ఏరా! దెబ్బలు కావాలా?'
'నిన్ను చూసి ఎవరన్నారు?'
అర్థం కాకపోతే
బాబీ సినిమా చూడు !'
అందరి నోటా ఒకే మాట!
బాబీ...బాబీ

తప్పక చూడండి!

పసి హృదయాలు

దర్శకత్వం: యమ్మభిరాధ్రువరావు

డాడీ నీ లాంటివాళ్ళు తప్పకుండా చూడవలసిన సినిమా డబుల్‌ట్రాక్స్
నేడే చూడండి!



సాని — సంసారి పోరాటం

సానిగా బ్రతుకుతూ పుణ్యమూర్తుల కౌగిళ్ళ వల్ల సంసారి కావాలని ఆశతో, వలచి వచ్చిన భర్తకు న్యాయం చేకూర్చాలని పాత అలవాట్లను మార్చుకుని, సంసారిక జీవితాన్ని ప్రారంభించే సమయంలో నా జీవితాన్నే బలిచేసుకోవలసివచ్చింది. అందుకు కారణం — నా గత జీవితం మాలేక సంసారిగా జీవించడం ఇష్టత లేకనా...

చేతనావారి — మీరే చెప్పండి—

గీత A — గీత

చిత్రం చూసి

డిశంబర్ 20 విడుదల! ఉదయం ఆటతో...

వాణిశ్రీ నటించిన విషాదాత్మకమైన కృష్ణం చిత్రం!

శ్రీ శ్రీనివాస కంబైన్స్

కిలాడి దొంగలు

నిర్మాత: వి. రామకృష్ణ * దర్శకత్వం: యం. చక్రవర్తి
ఆంధ్ర: భానుపిక్చర్స్ రిలీజు చేస్తే

సాంధ్యశ్రీ ప్రొడక్షన్స్—

మనువు-మనసు

పగతో ఆమె
రగిలించిన మంటలు
ఆమె అయిదవ తనాన్నే
ఆహుతి తీసుకుంటే
ఆ స్త్రీ
ఏ మౌతుంది?
మహిళా లోకానికి
మహోత్తర కానుక!



నిర్మాత: పి. త్రినాథరావు * కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: పి. చిన్నప రెడ్డి M.Sc.,

---

చిత్రకల్పనవారి

అందాల రాముడు

నేడు 45,3,67,390 వ రాత్రి సంయుక్త ప్రదర్శన